

**"నా** మనస్సంతా వ్యాకులత చెందియున్నప్పుడు, ఏదో అర్థం కాని ఆందోళనతో హృదయం బరువెక్కినప్పుడు నాకు తోడుగా నిలచేది భగవద్గీత ఒక్కటే... ఆ క్షణంలో భగవద్గీత తెరుస్తాను. కళ్లెదురుగా కన్పించిన శ్లోకం అర్థ, తాత్పర్యాలతో సహా చదువుతాను... అంతే! ఎవరో చేత్తో తీసి పారేసినట్లు వ్యాకులత పటాపంచలయిపోతుంది. ఆందోళన మాయమై ఆ స్థానే గీతాచార్యుడు నా ముందు నించుని, తన మృదువచనాలతో ఓదారుస్తున్నట్లవుతుంది."

# "నాకు తెలీని నిజం"

ఈ మాటలన్నది ఎవరోగాదు. మన జాతిపిత, స్వరాజ్య ప్రదాత. పూజ్య బాపూజీ...

బాపూజీ చెప్పింది అక్షరాలా నిజం అని నమ్మే వాళ్లలో నేనొకణ్ణి. నిజం అనేది ఓ పదార్థం కాకపోయినా, ఒక అద్భుతమైన 'శక్తి' అని న నమ్మకం. అక్షరాక్షరంలో నిజం తప్ప మర అర్థం గోచరించని బృహద్గ్రంథం భగవద్గీత.

షిప్‌యార్డ్ ఉద్యోగంలో గుమాస్తాగ ముప్పైమూడేళ్లు అవిశ్రాంతంగా శ్రమించేక యిన్నాళ్లు, నా జీవితానికేది లోటుగా భావిస్తూ వచ్చేనో, ఆలోచించి భర్తీ చేసుకుని భార్యా, పిల్లలతో శేషజీవితాన్ని హాయిగా కొనసాగించేయాలన్న తపనతో వాలంటరీ రిటైర్‌మెంట్ పుచ్చుకున్నాను.

ఇన్నేళ్లుగా చేసిన అప్పులు తీర్చేసేను. ఇల్లు

వేసుకుని నెలనెలా బేంకువారిచ్చే వడ్డీ డబ్బుల్తో ఏ చీకూ ... చింతా లేకుండా హాయిగా గడిపేయాలన్న నా ఆలోచనకు అర్థంకాని అవాంతరాలు భార్యా, పిల్లల రూపంలోనే ఎదురైనాయి.

పెద్దవాడికి సరైన ఉద్యోగం లేదు. పదివించింది యమ్మెస్సీ ... కంప్యూటర్స్. టెంపరరీ ఉద్యోగం. ఉన్న ఊళ్లోనే నెలకు మూడువేలిస్తారు. రెండోవాడికే ఉద్యోగం లేదు. పదివించింది బి.యస్సీ. ఖాళీగా తిరుగుతాడు. కాని, ఎప్పుడూ బిజీగా, తలమునకలైన పనిలో ఉన్నట్లు కన్పిస్తాడు. ఆఖరిది పాప. దూరంగా రెండు జిల్లాల ఆవల బీ.టెక్. చదువుతోంది.

ఇంకా ఎవరికీ వివాహాలు చేయలేదు.

"సర్వీసులో ఉన్నప్పుడే పెద్దవాడికో, లేకుంటే అమ్మాయికో పెళ్లి చేసేయ్యవలసింది 'రావు' గారూ... తొందరపడి రిటైర్మెంట్‌కు పోయేరు."

ఒకరిద్దరు మిత్రులిచ్చిన సలహా మొదట్లో చేదు మాత్రలా అన్పించినా, రాన్రాను అదెంత విలువైందో అర్థమైంది. ఈ సలహా యిచ్చిన వాళ్లు మహాత్మాగాంధీ చెప్పిన భగవద్గీత



## 'హవా'తో వెర వదులుతుందా?

ఉదయించే సూర్యునికే అందరూ నమస్కరిస్తారట. అలాగే బాలీవుడ్‌లో కాస్త కనుమరుగైన తారల సంగతి కనుక్కునేవారే లేరంటారు. తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న నటి టబ్బూ. ఎందుకు ఆగాయో కానీ, టబ్బూ చిత్రాలు నాలుగైదు విడుదల కాకుండా వుండిపోయాయట. ఇప్పుడు హారీ బవేజా 'హవా' చిత్రం విడుదలతో టబ్బూను గురించి అందరూ చెప్పుకుంటున్నారు. 'హవా' హారర్ చిత్రం. దీంతో ఇంకా టబ్బూ చిత్రాలేవైనా వుంటే దెబ్బకు విడుదలైపోతాయంటున్నారు.

ఉదంతం కన్నా, గొప్ప నిజం చెప్తున్నారని మా అనుకోక పోవడమే నేను చేసిన నేరం.

విలువైంది కాలం. నా దృష్టిలో అంతకన్నా విలువైంది నిజం. భార్యా, పిల్లలూ అంతా మనిషి జీవనయానానికి సహచరులు. గమనం నిర్దేశించకపోయినా సరే, గమనంలో వాళ్లు మనతోపాటు పయనించేవాళ్లే. అయితే వాళ్లు పయనించేది మనం నడుపుతున్న బ్రతుకుబండి మీద. సరిగ్గా నడిస్తే, మనవంటి సమర్థులకు పిల్లలైనందుకు గర్వం ప్రకటిస్తారు. నడవకపోతే చింతిస్తారు.

సరిగ్గా యిదే... యిదే అవస్థ నాది.

అవస్థలో పలురకాలున్నాయని పెద్దలన్నా, యీ బైపు అవస్థ, రిటైర్మెంట్ అయిన వ్యక్తులు ఏ మాత్రం భరించలేనిది.

"ఇంట్లో బియ్యం అయిపోయేయి. బజారుకెళ్లి తీసుకురండి. తెస్తేనే 'మీకు తిండి' లేకుంటేలేదు." మీకు తిండి అన్నమాటను నొక్కిపెట్టి సాగదీస్తూ అంటున్న అర్థాంగి వంక కోపంగా చూసేను. 'మీకు' అనే బదులుగా 'మనకు' అని అంటే ఎంతో బావుండేది.

"ఈ నెల నా జీతం పూర్తిగా రాలేదు. స్నేహితులు పెళ్లిళ్లు వగైరాలుకోసం సెలవులు పెట్టేసేను కదా! అన్నింటికీ కాసుకుని చేతిలో యిదిగో సగం జీతం పెట్టేడు మా మేనేజరు."

జేబులోంచి పదిహేనువందలు తీసి నా చేతిలోనుంచుతూ అన్నాడు పెద్దవాడు. ఒకటో తారీఖునాడు బేంకునుంచి నేను తీసుకొచ్చిన నాలుగువేలు ఏడోతారీఖునాటికి ఖతమే. ఇంకా యిరవైరోజులు ఈ పదిహేనువందలతో గడపాలి...

ఎలా?... ఎలా?...

ఆ రాత్రి భోజనాల దగ్గర కూర్చున్నప్పుడు ఆవిడ ఓ పచ్చినిజం చెప్పింది. రోజులు ఎలా గడుస్తాయి? అన్న ప్రశ్న క్షణ క్షణం పట్టి పీడిస్తున్న ఆవేళ అందర్లోనూ దిగులు వ్యాపించింది.

"వాల్మీకిగా మారిన బోయవాడి జీవిత చరిత్ర ఓసారి చదవండి... మీ కర్తవ్యం ఏమిటో అర్థమౌతుంది."

ఓ పచ్చినిజం మా ఆవిడ నోటమ్మట వచ్చింది.

"నువ్వు ఏంచేసి ధనం తెస్తున్నావో... అది సన్మార్గంలోనా? హింసతోనా?... మోసంతోనా? అని మాకనవసరం. భర్తగా, కుటుంబ యజమానిగా నీ బాధ్యత. నువ్వు తేవాలి, తెచ్చివ్వాలి, మమ్మల్ని పోషించాలి. ఇందుకోసం నువ్వు చేసే ఏ పాపంలోనూ మాకు భాగం వుండదు." అంటుంది.

బోయవాడి భార్య. నిప్పులాంటి ఆ నిజాన్ని గుండెల్లోనే దాచుకుని, విరక్తిపుట్టి, విరాగియై, చివరకు మహర్షి అయ్యాడు వాల్మీకి, శ్రీ మద్రామాయణాన్ని రచియించేడు.

కాని నా పరిస్థితి వేరు. కాలం వేరు. మనుషులు మనస్తత్వాల్లో అభిరుచుల్లో చాలా పెద్ద పెద్ద మార్పులు రావడంతో ఏం చెయ్యాలో బోధపడ్డాక, ఏం చేయకూడదో... అన్న దానిమీద నేను దృష్టి పెట్టలేదు.

ఎంతోకాలం సర్వీసుచేసి, రక్తమాంసాలు కరిగించుకుని నెలనెలా నా కుటుంబాన్ని పోషించుకుంటూ, యిన్నేళ్లు సర్వీసుకు అందిన ప్రతిఫలంనుంచి నెలనెలా సంపాదనలాగే యింట్లో యిస్తూ వస్తూవుంటే, యిలా సంపాదించు, తే, పోషించు అన్న మూడు ముక్కలు మూడు ప్రక్కలా కత్తుల్లా దూసుకువచ్చేస్తే ఏం చేయాలింకా???...

పిల్లలు చాలినంత సంపాదించలేకపోతున్నారన్నది పచ్చి నిజం. ఇంట్లో ఖర్చులు తలకుమించి వుంటున్నాయన్నది అంతకన్నా నిజం.

పోనీ... మగ పిల్లలకు పెళ్లిళ్లు చేసేస్తే?... తప్పో, ఒప్పో, అని ఆలోచించలేదు. తరువాత్తరువాత తెల్సింది తప్పని. ఆడపిల్లకి పెళ్లి చేయకుండా మగపిల్లలకి పెళ్లిళ్లు చేస్తే ఎలా? కుదరదు. అంది మా ఆవిడ.

సుప్రీంకోర్టు జడ్జిమెంటులా ఓ అధికార ప్రకటన యిచ్చేసింది. సరే, అలాగే చేద్దాం అన్నాకగాని ఆవిడకు శాంతించలేదు.

తలంతా అయోమయంగా అయిపోయింది. భగవద్గీత మంత్రం మహత్యం చెప్పిన సూత్రం వుంది కదా!!

పుస్తకాల రాక్‌లో వున్న భగవద్గీతను తీసి, ఆ మధ్యనే దేవుడి పూజామందిరంలో వుంచుకున్నాను.

మెల్లగా వెళ్లి 'భగవద్గీత'ను అందుకున్నాను. అది చూసింది మా ఆవిడ.

"మన గీతలు బాగోలేనప్పుడు భగవద్గీత ఏం చేస్తుంది? మరో దారేదో ఆలోచించండి. పుస్తకాల్లో మన సమస్యకు పరిష్కారం దొరకదు."

ముఖం చిట్లించుకుంటూ అంది మా ఆవిడ. నవ్వుకున్నాను. నా నవ్వు మా ఆవిడకు కంపరం

కలిగించి వుంటుంది.

"నేను నిజం చెబుతున్నాను. ఆ పుస్తకాలు వగైరాలు, పట్టుకువేలాడక, పెళ్లికి డబ్బు సంపాదించే మార్గం ఆలోచించండి." అంది.

ఆ మాటలకు మనసంతా వ్యాకులతతో నిండిపోయింది. భగవద్గీత తెరిచేను. నా కనుపాపలు ముందుగా చూసిన శ్లోకం చూడగానే ఆనందం, ఆశ్చర్యం కలిగిన మాట నిజం.

"సంకల్ప ప్రభవాన్ కామాన్ త్యక్త్వా సర్వానశేషతః!
మనసైవ కేంద్రీయ గ్రామం వినియమ్య సమంతతః!! (6 (24))

మనకి జీవితంలో లభించేవన్నీ సంకల్పము వలననే అని గీతాచార్యుడంటాడు. అలా లభించేవి పశువులు, పుత్రులు, మిత్రులు, భార్యా, పిల్లలు మొదలగునవి. వీరిని మనకు సంబంధించని వారుగా విడిచిపెట్టి, యింద్రియాలను నిగ్రహించి మనస్సును ఆత్మయందు నిలపాలి.

నా మనసిప్పుడు చెప్పరాని ఆనందంతో నిండిపోయింది. నేనిప్పుడు చేయాల్సిందేవిటో, నా కర్తవ్యం ఏవిటో ఒక్క శ్లోకంతో గీతాచార్యుడు నాకళ్ల ముందుంచేడు.

కళ్లు, చెవులు, ముక్కు అన్నీ బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయి. నాడీ వ్యవస్థ కూడా మెరుగ్గా వుంది.

అచేతనానికి మూల కారణమైనదేదో అది కనుక్కున్నాననిపించింది. ఆత్మను పరిపూర్ణంగా, పరిశుద్ధంగా వుంచుకోవాలన్న 'తపన' కలిగింది. మనస్సును మెల్లగా ఆత్మలో లీనం చేయాలన్న ఆలోచన కలిగింది.

భగవద్గీతను మూసి, లేచి నించున్నాను, బట్టలు తొడుక్కోవడానికి సిద్ధమౌతూ.

"ఎక్కడికి పోతున్నారు?"... ప్రశ్నించింది మా ఆవిడ.

"సంపాదించడానికి"... జవాబిచ్చేను.

ఆశ్చర్యంగా చూసేరు మా ఆవిడా పిల్లలూ.

"అవును. భౌతికమైనవి సంసారానికి పనికివచ్చేవేవో అవే యింతవరకు సంపాదించేను. కాని... అసలు ఈ జన్మ పరిపూర్ణతకోసం సంపాదించాల్సినవేవో యింతవరకూ తెలీలేదు. ఇప్పుడు తెలిసింది. అందుకే వెళ్తున్నాను."

నా మాటలు ఎవరికీ అర్థమైనట్లు లేదు. వాళ్ల ముఖాలు చూస్తూనే తెలిసిపోయింది. ఆశ్చర్యంగా... యింకా అలాగే చూస్తున్నారు.

"ఎక్కడికి వెళ్లినా తిరిగి తిరిగి మీరీ యింటికి రావలసిందే...

నన్నూ, పిల్లల్నీ పోషించవలసిందే!! మీరు సంపాదించేదంతా మీ మీదనే ఆధారపడివున్న మా కోసమేనని మర్చిపోకండి" అంది మా ఆవిడ.

నేనేం మాట్లాడలేదు. దగ్గరగా వచ్చిందావిడ.

"జ్ఞానోపార్జనకోసమో, ముక్తిని సంపాదించడం కోసమో వెళితే, అది మీకు అంత సులభంగా దొరకదు, తల్లిదండ్రులతో, భార్యా, పిల్లలతో బంధు మిత్రులతో కలిసి మెలసి వుంటూ, మీ ధర్మం మీరు నెరవేరుస్తూ గృహస్థుగా విజయం సాధిస్తే చాలు."

స్వరం కాస్త పెంచి, హెచ్చరికగానే అంది మా ఆవిడ.

ఈసారి ఆవిడ అన్నది నిజమేనా?

ముందుకు వేయబోయిన నా అడుగులు ఆగిపోయేయి.


గీతాచార్యుడి ఉపదేశాన్ని నేను తప్పుగా అర్థం చేసుకున్నానా? ఆశ్చర్యపోతూ మా ఆవిడ వంక చూసేను. ఆవిడ కళ్లు జ్యోతుల్లా ప్రకాశిస్తున్నాయి.

రోజూ నేను డ్యూటీకి వెళ్లిపోయేక పూజామందిరంలో పెట్టిన భగవద్గీతను నాకు తెలియకుండా, రోజుకో అధ్యాయం చొప్పున చదివిందని, అందులోని ప్రతీ అక్షరాన్నీ అర్థవంతంగా, విశ్లేషించుకుందన్న నిజం నాక్కూడా తెలియదు. ■


# HIV ఎయిడ్స్
## (ఉచిత కౌన్సిలింగ్)



డా.పి.ఎస్.వి.సత్యనారాయణ
వైద్యనిపుణులు
(ఆయుర్వేద&హోమియో)



డా.పి.ఎస్.వి.కృష్ణ
వైద్యనిపుణులు

కేంద్రప్రభుత్వ కుటుంబ ఆరోగ్య సంక్షేమ మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ-ICMR, CCRAS & నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (NACO) వారు డా.పి.ఎస్.వి.సత్యనారాయణ గారి HIV/ఎయిడ్స్ వైద్యం గురించి ఈ క్రింది విధంగా ప్రశంసించారు.

ICMR: (Order No. HIV/09/07/95- ఎయిడ్స్) TRM 13-2-95 నిర్వహించిన సమావేశంలో మీరు పంపిన ప్రపోజల్స్, ఫలితాలు నిపుణుల కమిటీచే ఆమోదింపబడి సలహాలు, నిబంధనలు పంపడమైనది.

CCRAS: (Order No.F.5-8/98-CCRAS/Tech/Hqrs) ఇప్పటి వరకూ మీరు దాదాపు 400మంది HIV/ఎయిడ్స్ రోగులకు చికిత్స చేశారని రికార్డులు, నివేదికలు తెలుపుతున్నాయి. ప్రస్తుత కాలంలో పట్టిపీడిస్తున్న HIV/ఎయిడ్స్ అనే జటిల సమస్యను పరిష్కరించేందుకు శాస్త్రీయ పద్ధతులలో మీరు గణనీయంగా కృషి చేశారని కౌన్సిల్ అభిప్రాయపడింది.

NACO: (D.O.No.T-11020/15/2000/NACO)

మీరు పంపిన రిపోర్ట్సు మేము పూర్తిగా పరిశీలించినాము. మా సంస్థ మిమ్మల్ని ప్రోత్సహిస్తుంది. ఈ సహస్రాబ్దిలో ఎయిడ్స్ భూచీని పారద్రోలడానికి ఎయిడ్స్ రోగుల కోసం మీరు సల్పిన కృషి ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది.

## జి.పి. ఇన్‌స్టిట్యూట్ (హాస్పిటల్)

(ఆఫ్ ఆల్టర్‌నేట్ థెరపీస్ అండ్ రీసెర్చ్ సెంటర్),
# 1-8-499/6, వెంకటేశ్వర స్వామి దేవాలయం వీధి, మెయిన్‌రోడ్ నుండి 4వ బిల్డింగ్, రోడ్ నెం.9, చిక్కడపల్లి, హైదరాబాద్
Ph: 27605827, 27646916, 55615411,
Cell: 98490 07228, Rel:31025001.